# ఊర్మిళ

కె. తాయారమ్మ



"అన్నయ్యా! ఈ కథ రాసిపెట్టవూ!" డైనింగ్ టేబిల్ దగ్గర టిఫిన్ తింటున్న అన్న శ్రీను దగ్గరికి నెమ్మదిగా నడుచుకుంటూ వెళ్ళి అడిగింది ఊర్మిళ.

"నన్ను విసిగించకు చెల్లాయ్! అవతల బోలెడన్ని పనులున్నాయి"! "అయినా నీకిదేం పిచ్చి? హాయిగా రేడియోతోనో, టీ.వీ.తోనో కాలక్షేపం చెయ్యక?" విసురుగా డైనింగ్ టేబుల్ ముందు నుంచి లేచాడు శ్రీను.

"ప్లీజ్ అన్నయ్యా! పోటీ గడువు దాటిపోతుంది!" "ఈ ఒక్క కథ రాసిపెట్టు! తరువాత నిన్ను బాధపెట్టను!" గొంతులో బేలతనం ధ్వనిస్తుండగా అంది ఊర్మిళ.

"సారీ చెల్లాయ్!" అంటూ వీధిలోకి నడిచి బండి స్టార్ట్ చేశాడు శ్రీను.

బండిశబ్దం దూరమయ్యేంతవరకు అలాగే నిలుచుండిపోయింది ఊర్మిళ.

"అన్నయ్య మంచివాడే!" కాని క్షణకాలం కుదురుగా కూచోలేడు. అయినా అడగడం తన

[illegible] ఒకటీ అరా రాసిపెట్టాడు [illegible] అడిగింది.

కాని ... భంగపడింది.

"ఊర్మీ ... అలా ఖాళీగా కూచోకపోతే ఈ మజ్జిగ చిలకరాదటే?" "నేనొక్కర్తినీ ఈ యింటిపనులన్నీ ఎలా చక్కపెట్టగలను?" అంటూ కేకేసింది తల్లి అరుంధతి.

మెల్లగా వంటింట్లోకి నడిచి, మజ్జిగగిన్నె ముందుంచుకుని చిలకసాగింది ఊర్మిళ.

ఆమె మనస్సు మనస్సులా లేదు. ఎన్నో ఆలోచనలు ఆమె బుర్రని దొలిచివేస్తున్నవి. తనకి భగవంతుడు సృజనాత్మక సామర్థ్యం యిచ్చేడు! కాని ... కాని ... మరి ఆలోచించలేకపోయింది.

ఏడుపు తన్నుకువచ్చింది. అయినా దిగమింగింది. మజ్జిగలో కవ్వం కదలడంలేదు.

"ఏమిటే అలా బొమ్మలా కూచున్నావు?" "ఎప్పుడూ పరధ్యానమేనా?" అంటూ ఊర్మిళ ముందు నుంచి మజ్జిగగిన్నె తీసుకుని చిలకసాగింది అరుంధతి.

"నీ బతుకు ఎలా వెళ్తుందోనే ఊర్మీ, అనుక్షణం నీ గురించే నా బెంగంతా! కన్నూ, కాలూ గట్టిగావున్నవాళ్ళ బతుకులే సక్రమంగా లేవు! ఇక నీ లాంటి వాళ్ళ సంగతి చెప్పాలా?"

ఈసారి దుఃఖం ఉప్పెనలా ముంచుకొచ్చింది ఊర్మిళకి. కన్నీరు చెక్కిళ్ళమీదుగా జారింది.

"ఇప్పుడు నేనేమన్నానని అంతలా ఏడుస్తున్నావు?" "ఇదంతా నా ఖర్మ!" "నువ్వు నా కడుపునే పుట్టాలా?" "వెళ్ళు!" "వంటయ్యాక పిలుస్తాను" అంటూ పొయ్యి దగ్గరకి నడిచింది అరుంధతి.

ఊర్మిళ మనస్సు చివుక్కుమంది. తను తిండికే పుట్టినట్టు మాట్లాడుతుంది తల్లి. రోజులో ఒకటి రెండుసార్లయినా తన అవిటితనాన్ని ఎత్తి చూపుతుంది.

తనలాంటి వాళ్ళు కన్నతల్లికి కూడా బరువే! నీరసంగా తన గదిలోకి నడిచింది ఊర్మిళ.

మంచంమీద బోర్లా పడుకుని వెక్కివెక్కి ఏడ్చింది.


"ఎలాగైనా ఈ రాత్రి కథ పూర్తి కావాలి"!

లేకపోతే పోటీ గడువు దాటిపోతుంది! ఓ ప్రముఖ వారపత్రిక కథల పోటీ పెట్టింది. ఫస్టు ప్రైజు యాభై వేలు. ఇంతవరకూ ఏ పత్రికా యింత అధికమొత్తంలో పారితోషికం ప్రకటించలేదు.

ఏ పత్రికలో కథల పోటీలు పడినా స్నేహితులు వచ్చి చెప్తారు "ఊర్మీ కథ రాయి!"

## మోహన్‌బాబు పుత్రుల చిత్రాలు

ప్రముఖ నటుడు మోహన్‌బాబు తన ఇద్దరు కుమారులను హీరోలుగా పరిచయం చేస్తున్న విషయం తెలిసిందే. స్వంత బ్యానర్‌లోనే ఇద్దరు కుమారులను పరిచయం చెయ్యనున్నారు. పెద్ద కుమారుడు విష్ణువర్థన్ చిత్రం జనవరిలోనూ, చిన్న కుమారుడు మనోజ్ కుమార్ చిత్రం మార్చిలోనూ ప్రారంభం అవుతాయి.



అంటూ.

ప్రాణ స్నేహితురాలు గీత అయితే మరీను.

పోనీ గీతను రాయమందామంటే గీతకి తెలుగు రాదు. వాళ్ళ నాన్నగారి ట్రాన్సుఫర్‌ల మీద పై రాష్ట్రాలలో తిరిగి వచ్చింది.

"ఇంక తనకు గతేమిటి?" చక్కటి కథ తన అంతరంగంలో రూపుదిద్దుకుంది. దానికి అక్షరరూపం కల్పించాలి! "ఎలా?"

"భగవాన్! ఏ వ్యక్తికీ అంగవైకల్యాన్ని కలిగించకు!" "అది మనిషి పాలిట ఎంత శాపమో?"

హృదయం బరువెక్కింది.

మెల్లిగా లేచి ఇవతలకు వచ్చింది. వరండాలో తండ్రి కూచున్నట్టున్నాడు. చిన్న దగ్గు వినిపించి అటు నడిచింది.

"నాన్నా!" నెమ్మదిగా పిలిచింది.

"ఏం తల్లీ!"

"నాకో కథ రాసిపెట్టరూ?"

"ఎలా తల్లీ నేను ఈ మధ్య కంటి ఆపరేషను చేయించుకున్నాను కదా" అన్నారు హయగ్రీవంగారు.

"ఔను కదూ!" అంటూ నాలుక కరుచుకుంది ఊర్మిళ.

"ఇప్పుడెలా?" అమ్మ అంతో యింతో రాయగలదు.

అయినా ఈ విషయం అడిగితే నాలుగు తిడుతుంది అమ్మ. ఆమెకి రెండు మూడు గంటలు కూచునే తీరుబడే వుండదు.

ఇక మిగిలింది నాన్నమ్మ. ఆమె ఎప్పుడూ గోవింద నామాలు పాడుకుంటూ వుంటుంది. "ఆమెని అడిగితే?"

ఆమెకి ఇంకా కళ్ళూ, పళ్ళూ గట్టిగానే వున్నాయి.

మెల్లిగా దేవుడి గది దగ్గరకి నడిచింది. నాన్నమ్మ ఒత్తులు చేసుకుంటున్నట్టుంది. పీట చప్పుడవుతోంది.

"నాన్నమ్మా! నాకో ఉపకారం చేసిపెట్టవూ?" "ఏమిటే పిచ్చిపిల్లా?" అంటూ ప్రశ్నించింది ఆవిడ.

"నేనో కథ చెప్తాను రాయగలవూ?"

"ఏం కథ?" "కాశీ మజిలీ కథా?" "మదన కామరాజు కథా?", "భోజకాళిదాసు కథా?" "భట్టి విక్రమార్క కథా?" అంటూ ప్రశ్నలవర్షం కురిపించింది.

అవన్నీ ఆవిడ జిహ్వాగ్రంమీద వుంటాయి మరి.

చిన్నప్పుడు అన్నయ్యనీ, తననీ వెన్నెల రాత్రులలో డాబామీద చెరోవైపూ పడుకోబెట్టుకుని కథలు చెప్తూ వుండేది.

నాన్న ఎప్పుడూ అంటూ వుంటారు. "అమ్మ ఈ కాలంలో అయితే కథలమీద పి.హెచ్.డి. చేసివుండేది" అని.

"ఆ కథలేవీ కావు నాన్నమ్మా!" "నేను ఊహించి చెప్తాను. అది నువ్వు రాయాలి".

"అలాగా!" "అయినా నేను కథలు చెప్పగలను, కానీ రాయలేనే!".

"ఏం ఎందుకని?"

"నేను చదువుకోలేదు కదా!"

"చదువుకోలేదా?" "మరి గోవిందనామాలు అంత బాగా పాడతావు?"

"అవన్నీ విని నేర్చుకున్నవే!" "అయినా ఆ రోజుల్లో చదువుకోనిచ్చేవారా?" "ఆడపిల్ల బడికెళ్తే వెలివేసినట్టు చూసేవారు". "అది బడికెళ్తే నేను దాన్ని పెళ్ళి చేసుకోను" అని చెప్పారట మీ తాతగారు. "అందుచేత నాలుగు రోజులు బడికి వెళ్ళినదాన్నే నన్ను మానిపించారు మా అమ్మా నాన్నా".

"ఆ కాలం అలాంటిది మరి" "మీ తాతగారు నాకంటే పాతికేళ్ళు పెద్ద" చెప్పుకుపోతుంది

నాన్నమ్మ.

ఇంక ఆ సోదె వినే ఓపిక లేదు తనకి.

మళ్ళీ తన గదిలోకి వచ్చిపడింది.

ఆలోచనలు కందిరీగల్లా ముసురుకుంటున్నాయి. మిల్టన్ అన్నాడు తన ప్యారడైజ్ లాస్టులో. "భగవాన్ నాకు అంధత్వాన్ని ప్రసాదించి మేలు చేశావు!" అని.

ఇది అన్నయ్యకి ఇంగ్లీషు మాష్టారు చెప్తూవుంటే విన్నది.

"తనకి అంధత్వం శాపమా? వరమా?"

ఊర్మిళ నుండి గాఢ నిస్వనం వెలువడింది.

ఇదివరకే అంధకారం కమ్మిన తన బ్రతుకు భయంకరంగా కూడా అనిపించసాగింది.

ఇప్పుడు ఏదోలా చూస్తున్నారు అందరూ. ఈ తల్లితండ్రులు గతిస్తే తన నెవరు పట్టించుకుంటారు?

తల్లి అన్నానికి పిలిస్తే లోపలికి నడిచివెళ్ళింది.

తనకి యిష్టమైన మామిడికాయ పప్పు, బంగాళాదుంప వేపుడు. అయినా అన్నం సయించలేదు.

"ఏమిటే! ఆ కోడి కొక్కిరింత?" "రాళ్ళు తిని రాళ్ళు అరిగించుకోవలసిన వయసు!" అంటూ కసిరింది తల్లి.

కంచంలో చేయి కడుక్కుని లేచింది.

"దీనికెంత పౌరుషం! ఎలా బతుకుతుందో ఏమో!" అంటున్న తల్లిమాటలు చెవుల సోకుతుండగా తన గదిలోకి నడిచింది.

మళ్ళీ ఆలోచనలు కమ్ముకున్నాయి.

మధ్యాహ్నం నిద్ర అలవాటు లేదు. మంచంమీద అటూ యిటూ పొర్లింది.

"ఎలాగైనా ఈ రోజు కథ పూర్తికావాలి."

"మరుసటి రోజు పోస్టుచేస్తేకాని గడువులోగా అందదు"

ఈ ఆలోచనతప్ప యింకే ఆలోచన చోటుచేసుకోడంలేదు ఊర్మిళలో.

ఒక్కసారి ఆమె అంతరంగంలో భావనారాయణగారు మెదిలారు.

భావనారాయణగారు పక్క యింటి ఆసామి. ఉపాధ్యాయ వృత్తి చేసి రిటైరయ్యారు. ఆయన్ని "బాబాయిగారూ" అంటూ పిలుస్తుంది ఊర్మిళ.

ఇదివరలో ఒకటి రెండు కథలు ఊర్మిళ చెప్తూవుంటే రాసిపెట్టారు. అవి పత్రికలలో ప్రచురింపబడ్డాయి. వాటికి పారితోషికాలు కూడా వచ్చాయి.

"బాబాయిగార్ని రాయమంటే పోలా?" అనుకుంటూ కాగితాలూ, పెన్నూ పట్టుకుని పక్క యింటివైపుకు నడిచింది.

లోపల నుంచి ఏవో మాటలు వినిపించి తక్కున వీధిగుమ్మంలోనే నిలుచుండిపోయింది.

భావనారాయణగారి అల్లుడు వచ్చినట్టున్నాడు. కట్నం గురించిన ఘర్షణ జరుగుతోంది లోపల.


భావనారాయణ గారు బతిమాలుతున్నారు అల్లుణ్ణి. "బాబూ ఈసారి నీతో అమ్మాయిని తీసుకెళ్ళు! త్వరలోనే నువ్వడిగిన డబ్బు సర్దుబాటు చేస్తాను" అని ప్రాధేయపడుతున్నారు మళ్ళీ మళ్ళీ.

అతగాడు ఏవేవో పేలుతున్నాడు.

భావనారాయణగారి కూతురు అమ్మణ్ణి చాలా రోజులుగా పుట్టింట్లోనే వుంటోంది.

ఏ ఇంటి బాధలు ఆ యింటివి! ఇలాంటి సమయంలో లోపలికెళ్ళడం భావ్యంకాదు అనుకుంటూ వెనుదిరిగింది ఊర్మిళ.

నాలుగు గంటలవరకూ ఆలోచిస్తూనే వుంది.




"ఈసారి తను కథల పోటీలో పాల్గోలేదు!"

"ఓసారి ఎటైనా వెళ్ళివస్తే మనస్సు ప్రశాంతంగా వుంటుంది!" అనుకుంటూ లేచి ముఖం కడుక్కుని చీర మార్చుకుని వీధిలోకి బయలుదేరింది.

ఊర్మిళ అంచనామీద కొన్నిచోట్లకి వెళ్ళగలుగుతుంది. స్నేహితురాలు గీత యింటికి, యింటికి దగ్గరలోనే వున్న బీచ్‌కి, కృష్ణచైతన్య మఠానికి యింకా కొన్నిచోట్లకి, ఇంట్లో ఎవరూ అడ్డుచెప్పరు!

జోళ్ళు తొడుక్కుని బయలుదేరింది.

క్షణకాలం ఎటు వెళ్ళాలో తోచలేదు. నెమ్మదిగా నడుస్తోంది ఫుట్‌పాత్‌మీద.

రోడ్డుకి ఆవలివైపు వుంది బీచ్. బీచ్‌లోకెళ్తే కాస్త ప్రశాంతత లభిస్తుంది. ఎవరో రోడ్డు దాటించారు.

మెల్లగా నడిచివెళ్ళి ఇసుకలో ఓవైపు కూచుంది.

ఆ చుట్టుపక్కల ఎవరెవరో కూచున్నట్టు తెలుస్తుంది వాళ్ళ మాటలనుబట్టి.

సముద్రం అన్ని రకాలవాళ్ళనీ సేదతీరుస్తుంది. అక్కడ వున్న కొంచెంసేపైనా కాస్త ఉల్లాసాన్ని కలిగిస్తుంది.

సముద్రఘోషనీ, తినుబండారాలమ్మేవాళ్ళ కేకలనీ వింటూ, ఇసుకని దోసిళ్ళలోకి తీసుకుని మళ్ళీ కిందకి వంపుతూ కూచుంది ఊర్మిళ.

"భగవంతుడు తనకెందుకిలాంటి శిక్ష విధించాడు?' "అందరిలా తనూ ఈ ప్రపంచంలోని అందాల్ని చూడగలిగితే ఎంత బావుణ్ణు!"

"తను పుట్టుగుడ్డిది కాదు! ఆరేళ్ళ వయస్సులో కారు యాక్సిడెంటులో కళ్ళు పోయాయి.

బతుకు అంధకారం అయిపోయింది.

అందరిలా తనకీ వయస్సు వచ్చింది. వినికిడి వల్ల చదువు అబ్బింది. "కాని ... కాగితంమీద కలం పెట్టలేదుగా?"

"తనలాంటి వాళ్ళకి అనుక్షణం ఎవళ్ళు సహాయం అందిస్తారు?"

"భగవాన్ ఈ బ్రతుకింతేనా?"

"పల్లీలు! పల్లీలు! "కేక వినిపించింది. ఆ కేక కర్ణపేయంగా వినిపించింది.

"అది నందూది!"

నందూ బీచ్‌లో పల్లీలు, మసాలా సెనగలు అమ్ముతూ వుంటాడు. అందరితో సరదాగా మాట్లాడుతూ వుంటాడు. తను ఎన్నోసార్లు

కొనుక్కుంది పల్లీలు అతని దగ్గర.

ఓసారి తమ పక్కనే కూచుని అడిగాడు. "మీకు చూపు ఆనదాండీ?" అని.

తమ చిన్నబుచ్చుకుని మౌనం వహించింది.

"నేనిలా అడుగుతున్నందుకు బాధపడుతున్నారా?" "నాకూ ఒక కాలు లేదండీ, యాక్సిడెంట్‌లో పోయింది!" "జైపూరు కాలు పెట్టించుకున్నాను!" అన్నాడు.

తన పేరు అడిగాడు. అతని పేరు చెప్పాడు నందూ.

అప్పటి నుంచి యిద్దరూ మంచి స్నేహితులయ్యారు. తన బిజినెస్ వేగం అయిపోతే తనని రోడ్డు దాటించి వెళ్ళిపోతాడు నందూ.

లేకపోతే ఎవరి సాయాన్నో వెళ్ళిపోతుంది ఊర్మిళ.

అప్పుడప్పుడు నందూ తన ఇంటి సంగతులు చెప్పాడు ఊర్మిళతో.

తనకి వృద్ధురాలైన తల్లీ, పెళ్ళి కావలసిన ఇద్దరు అక్కచెల్లెళ్ళూ, చదువుకుంటున్న ఒక తమ్ముడూ వున్నారని. వాళ్ళందరికీ తనే ఆధారం! అయినా ఎప్పుడూ బాధపడుతున్నట్టు కనిపించడు నందూ.

నవ్వుతూ నవ్విస్తూ వుంటాడు.

"ఇతని అంగవైకల్యం ఇతన్ని బాధించదా?" అనుకుంది ఊర్మిళ ఎన్నోసార్లు.

"పల్లీలు, పల్లీలు!" కేక దగ్గరగా వినిపించింది. అటువైపు తిరిగింది ఊర్మిళ.

"ఊర్మిళగారూ పల్లీలు కావాలా?" దగ్గరగా వచ్చి అడిగాడు నందూ.

"వద్దు డబ్బులు లేవు" అంది ఊర్మిళ.

"డబ్బులు తరువాత ఇవ్వొచ్చు! ఇందండి! ఇవి తీసుకోండి!" ఆమె దోసిట్లో కాసిని పల్లీలు పోసేడు నందూ.

ఊర్మిళ ఏదో అనబోయేంతలో "పల్లీలు, పల్లీలు" అంటూ ఇంకోవైపు వెళ్ళిపోయాడు నందూ.

అలా ఆలోచిస్తూ వుండిపోయింది ఊర్మిళ.

ఆలోచనల మధ్య రెండు గంటల కాలం గడిచింది.

నందూ అమ్మకాలు పూర్తయినట్లున్నాయి. ఒంటరిగా కూచున్న ఊర్మిళ దగ్గరకొచ్చాడు.


"ఊర్మిళగారూ నేను ఇంటికి వెళ్తాను! మిమ్మల్ని రోడ్డు దాటించమంటారా?" అన్నాడు.

"నందూ నువ్వెంత వరకు చదువుకున్నావు?"

ఆమె ఎందుకలా ప్రశ్నించిందో అని ఆశ్చర్యపోతూ "పదవ తరగతి వరకు" అన్నాడు.

## పాపం ప్రీతి

సొట్టబుగ్గల సుందరి ప్రీతీజింతా 'నాకు ఇండస్ట్రీలోని ప్రతి ఒక్కరితోనూ అనవసరంగా అక్రమ సంబంధాలను అంటగడుతున్నారు. ఇంతకుముందు సంజయ్‌దత్ అన్నారు, ఇప్పుడు అమీర్‌ఖాన్ అంటున్నారు అని తెగ ఫీలయిపోతోంది. సంజయ్‌దత్ నా అభిమాన హీరో. అతను నన్ను చిన్నపిల్లలాగా చూసు కుంటాడు. అమీర్‌ఖాన్ నాకు కోస్టార్ మాత్రమేగానీ మా మధ్య ఎలాంటి సంబంధం లేదు అని వాపోతోంది. నేను నా ఎఫైర్స్‌ను ఎప్పుడూ దాచిపెట్టలేదు. అలాంటి అవసరం కూడా నాకు లేదు అంటోంది. మరి నిప్పులేనిదే పొగరాదుగా అంటే మాత్రం బాలీవుడ్‌లో నిప్పులేకపోయినా పొగ వస్తుందని అడ్డంగా వాదిస్తోంది. అయినా ఎఫైర్స్ ఉంటే మాత్రం ఉన్నదని నిజంగా చెబుతారా?



"నీ రైటింగు బావుంటుందా?"

ముత్యాలకోవలా వుంటుందని మెచ్చుకునేవారు మా తెలుగు మాస్టారు.

"ఐతే నాకో కథ రాసిపెట్టవూ?"

"కథా?"

"అవును! రేపే పోటీకి పంపాలి!" అంటూ లేచి నిలుచుంది. దార్లో అన్ని విషయాలూ నందూతో చెప్పింది.

సరేనన్నాడు నందూ. "ఇక్కడికి దగ్గరలోనే మా ఇల్లు! రాగలరా ఊర్మిళగారూ?" అన్నాడు నందూ.

"అలాగే!" అంటూ తను ఎప్పుడూ తీసుకునే స్టేషనరీ షాపులో కాగితాలూ, పెన్నూ తీసుకుంది.

నందూ వెంట వాళ్ళింటికి నడిచింది ఊర్మిళ. ఆ క్షణంలో నందూ పరాయివాడిలా అనిపించలేదు ఊర్మిళకి.

"ఎలాగైనా తన కథ పూర్తయిపోవాలి!" అంతే.

నందూ ఇంట్లో వాళ్ళకి ఊర్మిళని పరిచయం చేశాడు.

వాళ్ళు సాదరంగా మాట్లాడారు ఊర్మిళతో.

నందూ వాళ్ళమ్మ రెండు చపాతీలు ప్లేట్లో పెట్టి యిచ్చింది ఊర్మిళకి.

"ఫరవాలేదు తీసుకోండి!" అన్నాడు నందూ.

వాటిని తిన్నది ఊర్మిళ. గోడగడియారం ఎనిమిది గంటలు కొట్టింది.

ఊర్మిళ గుండె దడదడలాడింది. రాత్రి పదిగంటలకయినా కథ పూర్తి చేసుకుని ఇంటికి వెళ్ళిపోవాలి!" లేకపోతే ఇల్లు రణరంగంగా మారిపోతుంది.

తను గీత ఇంటికెళ్ళి అప్పుడప్పుడు లేటుగా వస్తూ వుంటుంది. "ఇప్పుడు కూడా అలాగే చెప్పెయొచ్చు!"

ఊర్మిళ కథ చెప్పసాగింది. నందూ రాస్తున్నాడు. రాసినదాన్ని మళ్ళీ చదివించుకు వింటోంది.

ఇద్దరిలోనూ ఏకాగ్రత చోటుచేసుకుంది.

గడియారం కొట్టే గంటలు వినిపించడంలేదు.

కథ పూర్తయ్యింది. పన్నెండు పేజీలకి వచ్చింది. గట్టిగా ఆవులించాడు నందూ.

"నందూ నీ నిద్ర పాడుచేశానా?"

"లేదు! కథ చాలా బాగా వచ్చింది!" అన్నాడు. అప్పటికి రాత్రి పన్నెండుగంటలయ్యింది.

"ఇప్పుడెలా వెళ్తుంది? ఇంట్లో అందరూ ఎంత కంగారు పడుతున్నారో?"

"ఈ రాత్రికి ఇక్కడే నిద్రపోండి! ఉదయాన్నే వెళ్ళొచ్చు!" అన్నాడు నందూ.

ఆ రాత్రికి అక్కడే వుండిపోయింది ఊర్మిళ.

మరునాడు ఉదయాన్నే ఇంటికి నడిచింది. ఊర్మిళ.

"రాత్రల్లా ఎక్కడ చచ్చావే?" "ఊరంతా నిన్ను వెతుక్కోలేక చచ్చాం" అంది తల్లి పెద్ద గొంతుతో.

"అయినా వయసొచ్చిన పిల్లకి ఈ తిరుగుళ్లేమిటి?" ఇంకా వదలలేదు తల్లి.

"ఇప్పుడని ఏం ప్రయోజనం? ముందునుంచీ వుండాలి ఈ జాగ్రత్త!" నాన్నమ్మ ఉవాచ.

వాటన్నిటినీ మౌనంగా వింటూ తన గదిలోకి నడిచింది ఊర్మిళ.

ఆ రోజు కథ పోస్టు చేయించింది ఎదురింటి వినతి చేత. వినితి సెవెన్త్ చదువుతోంది. ఊర్మిళని "అక్కా!" అని పిలుస్తూ వుంటుంది.

ఊర్మిళ పోస్టు పనులన్నీ చేసిపెడుతూ వుంటుంది.

రోజులు దొర్లుతున్నాయి.

ఊర్మిళ అప్పుడప్పుడు బీచ్‌లో నందూని కలుస్తూనే వుంది.

నందూ ఊర్మిళకంటే రెండేళ్ళు చిన్నవాడు. మాటల మధ్యలో తెలుసుకుంది.

జీవనయానంలో ఎన్ని పరిచయాలో. నందూ పరిచయం, స్నేహం అన్నీ ఎండలో చలివేంద్రంలాగా, అలసి సొలసిన శరీరానికి పిల్లతెమ్మెరలాగా అనిపిస్తూ వుంటాయి ఊర్మిళకి.

రెండు నెలలు గడిచాయి.

ఒక రోజు రిజిష్టర్డ్ పోస్ట్ వచ్చింది ఊర్మిళకి. మెల్లిగా సంతకంచేసి తీసుకుంది.

అంచనామీద సంతకం చేస్తుంది ఊర్మిళ.

"అన్నయ్యా! చదవవూ!" అతనిచేతికిచ్చింది ఉత్తరాన్ని.

ఏ కళనున్నాడో శ్రీను, "ఏదీ ఇలా తే!" అంటూ కవరు అందుకుని విప్పిచూసి, "ఫెంటాస్టిక్!" అంటూ గట్టిగా అరిచాడు.

"ఏమిటన్నయ్యా?" అంది ఊర్మిళ అయోమయంగా.

చెల్లాయ్ కథల పోటీలో నీ కథ "శిక్ష"కి ఫస్టు ప్రైజ్ వచ్చింది!" అన్నాడు.

ఇంట్లో అందరూ పరుగుపరుగున వచ్చారు అక్కడికి.

## మంచిని పెంచి చూడు

చెడును మరచి చూడు
చెలిమి చేసి చూడు
మనసును జయించి చూడు
మంచిని పెంచి చూడు
ప్రతిఫలం పొంది చూడు
సాఫల్యం చెంది చూడు
నాటికీ నేటికీ
అంతరం ఎంతుందో చూడు
నాడు
నువ్వంటే కొందరికి భయం
ఇంకొందరికి ద్వేషం
మరికొందరికి అసహ్యం వేరొకరికి చులకన
నేడు...
నిన్నెవరూ కాదనలేరు
మెచ్చని వారు లేరు
ప్రేమించని వారు లేరు
ప్రపంచాన్ని జయించటం అంటే ఇదే!

**- తటవర్తి రామచంద్రరావు**

ఊర్మిళ పెదాలమీద చిరుదరహాసం వెలిగింది.

ఒక్కసారి ఆమె అంతరంగంలో నందూ మెదిలాడు.

"చెల్లాయ్ నువ్వెంత లక్కీ ఫెలోవి!" 'యాభైవేలు ప్రైజ్ అంటే మాటలా?" నాకో మోటార్ బైక్ కొనిపెట్టవూ?" ఊర్మిళ గెడ్డం పుచ్చుకుని బతిమాలేడు శ్రీను.

"ఇదిగో ఊర్మీ నాకు ఎన్నాళ్ళబట్టో బ్రిడ్జీగాజులు చేయించుకోవాలని వుంది!" "నువ్వు అప్పుడప్పుడు వేసుకోవచ్చు!" "చేయించవూ!" తల్లి అరుంధతి అభ్యర్థన.

"ఇదిగో ఊర్మీ చిన్నప్పుడు నీకు ఎన్నో కథలు చెప్పి ఇంతటిదాన్ని చేసేను." "నాకో వెండి ఒత్తుల పెట్టె చేయించవూ?" నాన్నమ్మ అర్థింపు.

ఊర్మిళ మౌనం వహించింది.

స్నేహితురాలు గీత వచ్చి ప్రత్యేకంగా అభినందించింది.

రెండు రోజులు గడిచాయి.

ఇల్లంతా ఆనందం తాండవిస్తోంది.

ఆ రోజు ఉదయాన్నే ఊర్మిళ వీధిలోకి బయలుదేరింది. చేతిలో కవర్లూ అవీ వున్నాయి.

"ఇంకో కథ రాస్తావా తల్లీ?" అంటూ ప్రశ్నించాడు తండ్రి.

చిన్నగా నవ్వి ఊరుకుంది ఊర్మిళ.

రోడ్డుమీద మెల్లగా నడుస్తోంది.

ఆమెలో ఎన్నో ఆలోచనలు సుళ్ళు తిరుగుతున్నాయి.

"ఎటు వెళ్ళాలి?"

ఆమె కాళ్ళు నందూ ఇంటివైపుగా దారితీశాయి.

నందూ ఇంటిని సమీపించింది.

నందూ ఇంట్లోనే వున్నట్లున్నాడు.

"రండి ఊర్మిళగారూ, ఇంకొక కథ రాసిపెట్టాలా?" సాదరంగా ఆహ్వానిస్తూ ప్రశ్నించాడు నందూ.

"నందూ నా కథకి ఫస్టు ప్రైజు వచ్చింది". "ఆనాడు నువ్వు కథ రాసివుండకపోతే నాకీ బహుమతి వచ్చి వుండేదే కాదు!".

"ఈ కథ రాయడం అనేది నా పట్ల మహత్తర విషయం!" "ఏం కథలు రాయకపోతేనేం?" అనేవాళ్ళు కూడా వున్నారు.

"నందూ భగవంతుడు అనేవాడు ఎక్కడో వుండడు". మనిషి రూపంలోనే ప్రత్యక్షమయి సహాయం చేస్తూ వుంటాడు.

"నువ్వు నాకు దేవుడితో సమానం!"

"ఊర్మిళ గారూ!"

"నందూ! ఇదిగో ఈ యాభైవేల రూపాయల చెక్కు నేను నీకు బహుమానంగా యిస్తున్నాను!" "దీన్ని సద్వినియోగం చెయ్యి!" అంటూ దాన్ని అతని చేతిలో పెట్టి వెనుదిరిగింది ఊర్మిళ.

"ఊర్మిళగారూ!" అంటూ ఆశ్చర్యంగా చూస్తూ నిలుచుండిపోయాడు నందూ.

అప్పటికే వెళ్ళిపోయింది ఊర్మిళ సందు మలుపు తిరిగి. ❋

